# ఘనంగా మే డే వేడుక

## ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఇరుగురాల భూమేశ్వర్

**పెగడపల్లి, మే 1 ( చట్టం న్యూస్):** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల కేంద్రంలో కీచులటపల్లె,ఎల్లాపూర్ వెంగళాయిపేట్,మే డే (ప్రపంచ కార్మిక దినోత్సవం) వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ ర్యాలీ అనంతరం, స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఇరుగురాల భూమేశ్వర్ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన కార్మికులను ఉద్దేశించి ప్రసంగించారు.




**అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం**

1886లో చికాగో నగరంలోని హే మార్కెట్‌లో పనిగంటల తగ్గింపు కోసం, బానిసత్వ విముక్తి కోసం పోరాడి ప్రాణాలర్పించిన కార్మికుల త్యాగాలను ఆయన స్మరించుకున్నారు. వారి పోరాట ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న హక్కులని కొనియాడారు.

**కేంద్ర ప్రభుత్వ విధానాలపై ధ్వజం**

బీజేపీ ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తోందని భూమేశ్వర్ విమర్శించారు. బ్రిటిష్ కాలం నుండి పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, వాటిని 4 లేబర్ కోడ్‌లుగా మార్చడం దుర్మార్గమని అన్నారు. ఇది కార్మికులను మళ్లీ బానిసత్వంలోకి నెట్టడమేనని ఆవేదన వ్యక్తం చేశారు.

- కార్మికులకు కనీస వేతనం రూ. 26,000 అమలు చేయాలి.
- పని భద్రతతో పాటు ఈఎస్ఐ (ESI), గ్రాట్యుటీ, ఇన్సూరెన్స్ సౌకర్యాలు కల్పించాలి.
- కాంట్రాక్ట్ వ్యవస్థను రద్దు చేసి, కార్మికులను పర్మినెంట్ చేయాలిని
- సూపర్ మార్కెట్లలో కార్మికులతో 12 గంటల పాటు పని చేయించుకోవడాన్ని తీవ్రంగా ఖండించారు.

ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు స్థానిక సర్పంచ్ ఓరు గల అరుణ శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీలు బొమ్మన జమున, స్వామి, కడారి తిరుపతి, ఉపసర్పంచులు బత్తుల ప్రదీప్ రావు, కుంచె రాజేందర్, శనిగారపు ప్రవీణ్, ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు రాచర్ల సురేష్ బొమ్మన శంకర్, పురుషోత్తం, రామకృష్ణ, రౌట్ల స్వామి, లచ్చన్న, ఆత్మకూరు రాజేష్, సిగిరి రాజ్‌కుమార్, మేక చంద్రయ్య, తడగొండ అంజన్న, లింగంపల్లి కొమరయ్య, బక్క శెట్టి లచ్చయ్య, బండారి మహేష్, తోట గంగన్న, పులి శ్రీకాంత్, ఘర్షకుర్తి రాజు, సుంకే ప్రకాష్, రాచర్ల నరసయ్య, శ్రీరామ్ పోచయ్య, నరసయ్య, మల్లారపు నర్సయ్య, మచ్చ అంజయ్య, మోదం పెల్లి మల్లయ్య తదితర కార్మిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.






# అక్షయ కష్టానికి ఫలితం

## పదవ తరగతి 550 మార్కులు



**నార్పల మే ,1,(చట్టం) న్యూస్ :** నార్పల మండల కేంద్రంలో ఉయ్యాలకుంట వీధి నందు నివసిస్తున్న కాగొల్ల ప్రభుదాస్ మల్లేశ్వరి కూతురు కాగొల్ల అక్షయ పదవ తరగతి ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనపరిచి, 550 మార్కులు సాధించి అందరి ప్రశంసలు అందుకున్నది తన కృషి పట్టుదలతో ఈ విజయాన్ని సాధించి అక్షయ తన కుటుంబ సభ్యులకు గురువులకు గర్వకారణంగా నిలిచింది ఎల్ ఎస్ ఆర్ డబ్ల్యు పాఠశాల లో ప్రారంభం నుంచే క్రమశిక్షణతో చదువుతూ పగలు రాత్రి కష్టపడి చదివి ప్రతిపరీక్షల్లో మంచి ఫలితాలు సాధించిన అక్షయ పదవ తరగతిలో కూడా అదే ఉత్సాహంతో రాణించింది ఉపాధ్యాయులు మార్గదర్శకం తో తల్లిదండ్రుల ప్రోత్సాహంతో తన విజయానికి ప్రధాన కారణమని ఆమె తెలియజేశారు ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ఉపాధ్యాయురాలు అక్షయను అభినందిస్తూ భవిష్యత్తులో మరింత ఉన్న స్థానాలు సాధించి మరెన్నో మంచి మార్కులు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు అదేవిధంగా తన స్నేహితులు తన బంధుమిత్రులు గ్రామస్తులు కూడా అక్షయ విజయముపై హర్షం వ్యక్తం చేస్తూ ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు ఇంతటి చక్కని మార్కులు సాధించిన అక్షయ నార్పల మండలానికి గర్వకారణం అన్నారు

# Cpm మరియు CITU అద్వార్యాంలో మేడే వేడుకలు

ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలం మీ ఒకటి చట్టం ప్రతినిధి

ఆగిరిపల్లి మండలం లో సిపిఎం పార్టీ తరఫున మొత్తం 11 చోట్ల జెండాలు ఎగరవేయడం జరిగింది. మరియు సిఐటియుగా 5 చోట్ల జెండాలు ఎగురవేయడం జరిగింది. ఆగిరిపల్లి మండల కేంద్రంలో గవర్నమెంట్ హాస్పిటల్ దగ్గరలో మెయిన్ రోడ్డు మీద కొండగట్టు కాలనీ వద్ద , ఆగిరిపల్లి సెంటర్లో ,సుందరయ్య నగర్ లోని పాతూరి వెంకటేశ్వర్ రావు గారి స్థూపం వద్ద, సిపిఎం ఆఫీస్ వద్ద సిపిఎం జెండాలు ఎగర వేయడం జరిగింది. ఈదులగూడెంలో సిపిఎం జెండా , సిఐటియు జెండా ఎగరవేయడం జరిగింది ,చిన్న ఆగిరిపల్లి లో సిఐటియూ జెండా , సిపిఎం జెండా ఎగారేయడం జరిగింది. ఈదర లో సిఐటియు జెండా , నెక్కలం గొల్ల గూడెంలో సుందరయ్య నగర్ లో సిపిఎం జెండా కుశలవ కంపెనీ వద్ద సిఐటియూ జెండా, నెక్కలం గొల్లగూడెంలో సెంటర్లో సిపిఎం జెండా అడవినెక్కలం అంబేద్కర్ నగర్ సిపిఎం జెండా ఎగురవేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో సుమారు సిపిఎం పార్టీ సభ్యులు 20 మంది, సిఐటియు గా అన్ని రంగాలనుండి మొత్తం 200 మంది కార్మికులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు ముత్యాల నరేష్ , కె వి కే ప్రసాద్ గారు, శామ్యూల్ వులకయ్య, కిరణ్ ,పవన్, స్టాలిన్, అర్జునరావు, అనిల్ సీనియర్ నాయకుడుకోటేశ్వరావు, సిఐటియు మండల కన్వీనర్ రాజులపాటి చంటి, మరియు కుశలవ సిఐటియు ప్రధాన కార్యదర్శి బి ఎన్ ఎస్ శ్రీనివాస్ అధ్యక్షులు అయ్యప్ప సహాయ కార్యదర్శి పేతులు, మరియు నాగేంద్ర , చప్పిడి శీను సాదం ప్రసాద్.. అబ్దుల్ వుల్ హక్ మరియు కార్మికులు పాల్గొని ఈ జెండా ఆవిష్కరణ విజయవంతం చేశారు.. పుచ్చలపల్లి సుందరయ్య గారి జయంతి కారణంగా ఆయనకు నివాళులర్పిస్తూ పూలతో జేజేలు పలుకుతూ నినాదాలు చేశారు



# ఘనంగా మేడే కార్యక్రమం

**నార్పల మే, 1,(చట్టం) న్యూస్ :** నార్పల మండల కేంద్రంలో గూగూడు మెయిన్ రోడ్డు నందు ఘనంగా మే డే జండా ఆవిష్కరణ చేయడం జరిగింది ఈ సందర్భంగా సిఐటియు నాయకులు బాలాజీ నాయక్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కాలరాస్తున్నారు అదేవిధంగా పోరాడి సాధించుకున్న లేబర్ చట్టాలను కుధిస్తూ పని గంటల విధానాన్ని పెంచుతూ కార్మికుల పొట్టలు కొడుతు కార్మికులతో వెట్టి చాకిరీ చేయిస్తూ కనీస వేతనాలు అమలు చేయక బానిస బ్రతుకులు బ్రతుకుతున్నారు అని అన్నారు ప్రతి సంవత్సరం పాలకులు మేడే సందర్భంగా ప్రతి కార్మికునికి కుటుంబానికి మేలు చేస్తామని చెప్పడం తప్ప ఆచరణలో ఎక్కడా సాధ్యం కాలేదని అన్నారు అదేవిధంగా కార్మికులకు తక్షణమే కనీస వేతనాలు 26,000 అమలు చేయాలి పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని ప్రతి కార్మికునికి ఇంటి స్థలము ఇల్లు నిర్మించాలని కార్మికుల కుటుంబంలో విద్య వైద్యం కూడా ప్రభుత్వమే భరించాలని అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు పంచాయతీ సిబ్బంది రాజారెడ్డి తపాల శివశంకర్ గాజుల లక్ష్మీనారాయణ శ్రీనివాసులు లక్ష్మీ లక్ష్మీ నరసమ్మ అంగనవాడి యూనియన్ లీడర్ శ్రీదేవి, రేణుకమ్మ, రామాంజనమ్మ, ఆశ వర్కర్లు, అంబిక, సరస్వతి, మునెమ్మ, భాగ్యలక్ష్మి, ఐకెపి యానిమేటర్లు మనోహర రాజారెడ్డి, ముఠా హమాలీలు నాగేందర్ రెడ్డి రామాంజనేయులు వన్నప్ప తదితరులు పాల్గొన్నారు



# త్రాగునీటి సమస్య పరిష్కరిస్తాం మండల అభివృద్ధి అధికారి మమతా దేవి





**నార్పల మే ,1,( చట్టం) న్యూస్ :** నార్పల మండలం బండ్లపల్లి సిద్దిరాచర్ల కొట్టాల గ్రామాల్లో త్రాగునీటి సమస్య మొదలవడంతో ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్ జనార్ధన రాష్ట్ర వాల్మీకి బోర్డ్ డైరెక్టర్ కుల్లాయప్ప గారితో కలిసి త్రాగునీటికి సమస్య పరిష్కారానికి గ్రామస్తులతో చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా మండల అభివృద్ధి అధికారి మమతా దేవి మాట్లాడుతూ త్రాగునీటి చేపట్టాల్సిన పనులు ఏమైతే ఉన్నాయో నాలుగు రోజులలోపల పూర్తి చేస్తామని తెలియజేశారు అదేవిధంగా గ్రామాల్లో ఉన్న చేతి పంపులు ఎక్కడికి అక్కడ రిపేరు చేయిస్తున్నాము పీడబ్ల్యూఎస్ స్కీం కింద ఉన్న బోర్లను రిపేరు చేయించడం జరిగింది అదేవిధంగా వృధాగా నీళ్లు వేస్ట్ చేయరాదని పబ్లిక్ కొళాయిలకు వెంటనే ట్యాపులు బిగించి నీటి కొరతను తీరుస్తామని ఆమె తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు పంచాయతి సెక్రటరీ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# వైశాఖ పౌర్ణమి సందర్భంగా అమ్మవారి విగ్రహ వితరణ



**ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలం మే 1 చట్టం ప్రతినిధి :** వైశాఖ పౌర్ణమి సందర్భంగా ఆగిరిపల్లి శోభనగిరిపై వేంచేసియున్న బ్రహ్మసూత్ర సహిత శ్రీ దుర్గా పార్వతీ సమేత మల్లికార్జున స్వామి వారి శివాలయంలో ఉదయం మహన్యాస పూర్వక రుద్రాభిషేకం ఏకవారా విశేషణము పంచామృత ఫలాభిషేకం తీర్థ ప్రసాద వినియోగం జరిగాయని ఆలయ ప్రధాన అర్చకులు దేవునిపల్లి శ్రీనివాస్ తెలిపారు .అలాగే వరాహ పుష్కరణి సమీపాన ఉన్న స్వయంభు కనకదుర్గమ్మ దేవాలయంలో మండల తెలుగుదేశం నాయకులు మాదల సత్య కుమార్ వసంత దంపతులు మరియు గుండు బోగుల చిన్నారి దంపతులచే వితరణ చేయబడిన కనకదుర్గ అమ్మవారి విగ్రహానికి పంచామృతాభి షేకం,పలరాశాభిషేకం, ధాన్య దివాసం, పుష్పాదివాసం, జలాభివాసం, నిర్వహించి కాజా కిషోర్ కుమార్ సుభద్ర దంపతులచే చండీ హోమం నిర్వహించారు .అనంతరం అన్నదానం, తీర్థ ప్రసాద వినియోగం జరిగాయని ఆలయ ప్రధాన అర్చకులు దేవునిపల్లి శ్రీనివాస్ తెలిపారు



# ఘనంగా కార్మిక దినోత్సవం..!



**కర్నూలు, చట్టం న్యూస్ (01 మే 2026):** జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి బి. లీలా వెంకట శేషాద్రి ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ లీగల్ సర్వీస్ యూనిట్ మెంబెర్ లయన్ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ మరియు రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ త్రినాధ్ ఆధ్వర్యంలో స్థానిక ఆర్టీసి బస్టాండ్ దగ్గర గల మార్కెట్ యార్డ్ నందు కార్మిక దినోత్సవం ఘనంగా నిర్వహించారు. రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ త్రినాధ్ మాట్లాడుతూ వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికుల సంక్షేమం కోసం నల్సా అసంఘటిత రంగంలో కార్మికులకు న్యాయ సేవలు పథకం 2015 మరియు రాజ్యాంగం కల్పించిన చట్టాల గురించి కార్మికులకు అవగాహన కల్పించారు గురించి వారికి తెలియజేశారు. డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ లేబర్ డిపార్ట్మెంట్ వారు అందించే ఈ శ్రమ్ కార్డులు పొందవలసిందిగా కార్మికులందరినీ కోరారు.ఈ కార్డు ఉంటే ప్రభుత్వం అందించి అన్ని రకాల సామాజిక భద్రతా పథకాలు వివిధ సంక్షేమ పథకాలు కార్మికులు వర్తింపజేయడం జరుగుతుందని తెలిపారు. కార్మికులకు ఎవరికైనా చట్టపరమైన సమస్యలు వస్తే వారు15100కు కాల్ చేస్తే వారికి ఉచితంగా న్యాయ సహాయం అందించి వారి సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు.అనంతరం లయన్స్ క్లబ్ అఫ్ కర్నూలు మెల్విన్ జోన్స్ ప్రతినిధి డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ 200 మందికి పైగా కార్మికులకు, సానిటరీ వర్కర్స్ కు మజ్జిగ అందించారు. ఈ కార్యక్రమం లో నాయకులు రాముడు తదితరులు పాల్గొన్నారు.

-----------

# బి పప్పూరు గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేసిన ఆలం నరసానాయుడు



**నార్పల మే ,1,(చట్టం) న్యూస్ :** నార్పల మండలం బి పప్పూరు గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమం లో పాల్గొన్న ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరసానాయుడు గారు వృద్ధులకు వికలాంగులకు వితంతులకు ఇంటింటికి పింఛన్ కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తలారి కుళ్లాయప్ప,ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ,గ్రామ కమిటీ అధ్యక్షుడు వెంకట నాయుడు,సీనియర్ నాయకులు సుధాకర్,పెద్దుల నాయుడు, మాజీ సర్పంచ్ నారాయణప్ప,డైరక్టర్ నరసింహుడు, కమలాకర్ ,ఆదినారాయణ రెడ్డి,రాంపల్లయ్య,నారాయణస్వామి,బుత్ కన్వీనర్లు పప్పూరు గ్రామ నాయకులు,సెక్రటరీ,సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





